# AIIMS Bibinagar Organises Vigilance Awareness Programme on Integrity, Accountability and Ethical Public Service

సాక్షి

## అప్రమత్తత పెంపొందించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న కృష్ణ గోపాల్

భువనగిరి(బీబీనగర్): ప్రతి ఒక్కరూ అప్రమత్తత పెంపొందించుకోవాలని న్యూఢిల్లీ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ కమిషనర్ కృష్ణ గోపాల్ గోయల్ అన్నారు. సోమవారం బీబీనగర్ ఎయిమ్స్‌లో అప్రమత్తత – అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజాసేవకు సంబంధించిన చట్టాలు, నియమాలు బాధ్యతలు, మహిళలపై లైంగిక వేధింపుల నివారణ గురించి వివరించారు. అనంతరం విజిలెన్స్ ప్రదర్శనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ అమితా అగర్వాల్, వైద్యులు పాల్గొన్నారు.

27/10/2026 | Bonagiri | Page : 11
Source : https://epaper.sakshi.com/

# ఎయిమ్స్‌లో విజిలెన్స్‌పై అవగాహన.. నిజాయితీతోనే సుపరిపాలన

## న్యూఢిల్లీ విజిలెన్స్ కమిషనర్ డాక్టర్ కృష్ణ గోపాల్ గోయల్..

### ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధత, పారదర్శకతతో విధులు నిర్వహించాలి..

బీబీనగర్, అక్టోబర్ 26 (మనం న్యూస్): విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్--2026లో భాగంగా బీబీనగర్‌లోని ఎయిమ్స్ విజిలెన్స్ సెల్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళి, ప్రయోజనాల సంఘర్షణ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'సమృద్ధి కోసం నిజాయితీ' అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల విధులు, బాధ్యతలు, నైతిక విలువలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (జదీణు), న్యూఢిల్లీ విజిలెన్స్ కమిషనర్ డాక్టర్ కృష్ణ గోపాల్ గోయల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత, సమర్థత, జవాబుదారీతనాన్ని పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళి-1964, క్రమశిక్షణా నియమాలు, సిబ్బంది వ్యవహారాల శాఖ (ణశ్రీు) మార్గదర్శకాలు, నైతిక ప్రవర్తన, ప్రయోజనాల సంఘర్షణపై వివరించారు.



ముందస్తు విజిలెన్స్, అవినీతి నివారణలో సాంకేతికత వినియోగం, పర్యవేక్షణాధికారుల బాధ్యతలు, అధికారిక ఆదేశాలను లిఖితపూర్వకంగా జారీ చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు సంబంధించిన నిబంధనలపై కూడా అవగాహన కల్పించారు. ఎయిమ్స్ వంటి స్వయంప్రతిపత్తి సంస్థల్లో వర్తించే నియమ నిబంధనలను తెలియజేశారు. ఎయిమ్స్ బీబీనగర్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ డాక్టర్ సంగీత సంపత్ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి విజిలెన్స్‌ను వ్యక్తిగత విలువగా అలవర్చుకుని సంస్థ పట్ల తమ విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా పాల్గొన్నవారితో విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ఎయిమ్స్ బీబీనగర్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా, డిప్యూటీ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) డాక్టర్ రాహుల్ శర్మ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్, విజిలెన్స్ అధికారి డాక్టర్ అనిల్ కుమార్, పరిపాలనా అధికారి సుజాత రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ లక్ష్మి, అధ్యాపకులు, పరిపాలనా సిబ్బంది, గ్రూప్-బి, గ్రూప్-సి ఉద్యోగులు హాజరయ్యారు. రెండు సెషన్లలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ గోపాల్ గోయల్ పాల్గొన్నవారి సందేహాలను నివృత్తి చేశారు.



ABN ఆంధ్రజ్యోతి

# ఉద్యోగులకు నిజాయితీ, నిబద్ధత కీలకం

బీబీనగర్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు విధి నిర్వహణలో నిజాయితీ, అంకితభావం, పారదర్శకత, జవాబుదారితనం ఉండాలని సీబీడీటీ విజిలెన్స్ కమిషనర్ డాక్టర్ కృష్ణగోపాల్ గోయల్ అన్నారు. సోమవారం బీబీనగర్‌లోని అఖిల భారత వైద్యవిజ్ఞాన సంస్థ (ఎయిమ్స్‌లో)విజిలెన్స్ సెల్ ఆధ్వర్యంలోకేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తన నియమావళిపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకుని ఏటా అక్టోబరు చివరి వారంలో విజిలెన్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు పాటించాల్సిన చట్టాలు, నిబంధనలు, విధి బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. విజిలెన్స్ వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం, వినియోగం ఎయిమ్స్ లాంటి స్వయం ప్రతిపత్తి గల సంస్థలకు వర్తించే నిబంధనలు మహిళా ఉద్యోగులపై లైంగింక వేధింపుల నిరోధక చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్ అమిత అగర్వాల్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

27/10/2026 | Nalgonda | Page : 7
Source : https://epaper.andhrajyothy.com

# విజిలెన్స్ వారోత్సవాల్లో అవగాహన సదస్సు

బీబీనగర్, న్యూస్‌టుడే: విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా బీబీనగర్ ఎయిమ్స్ విజిలెన్స్ సెల్ ఆధ్వర్యంలో సోమవారం 'సమృద్ధి కోసం సత్యనిష్ఠ' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కేంద్ర సివిల్ సర్వీసెస్ నిబంధనలు, ప్రయోజనాల సంఘర్షణ అంశంపై రెండు విడతలుగా నిర్వహించిన సదస్సుకు సీబీడీటీ విజిలెన్స్ కమిషనర్ డాక్టర్ కృష్ణ గోపాల్ గోయల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమితా అగర్వాల్ ఆయన్ని సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ డాక్టర్ సంగీత సంపత్ అతిథిని పరిచయం చేసి, విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించారు. సీసీఎస్ నిబంధనలు-1964, రూల్-3 ప్రకారం ఉద్యోగులు పాటించాల్సిన నిజాయతీ, నిబద్ధత, జవాబుదారీతనంపై డాక్టర్ గోయల్ వివరించారు.



సీబీడీటీ విజిలెన్స్ కమిషనర్ డాక్టర్ కృష్ణ గోపాల్ గోయల్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
www.mudranews.in

# ప్రభుత్వ ఉద్యోగులు నైతిక విలువలు పాటించాలి



**ముద్ర, బీబీనగర్:** ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, నైతిక విలువలు, జవాబు దారీతనంతో వ్యవహరించాలని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) విజిలెన్స్ కమిషనర్ డాక్టర్ కృష్ణ గోపాల్ గోయల్ సూచించారు. సోమవారం బీబీనగర్ ఎయిమ్స్‌లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా 'నిజాయితీతోనే అభివృద్ధి' అనే నినాదంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమాలు, ప్రయోజనాల సంఘర్షణ, అవినీతి నివారణ చర్యలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో పారదర్శకత పాటించడంతోపాటు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ఎయిమ్స్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ డాక్టర్ సంగీత సంపత్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి అప్రమత్తతను వ్యక్తిగత బాధ్యతగా భావించాలన్నారు. అనంతరం ఉద్యోగులతో విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, నర్సింగ్ అధికారులు, పరిపాలనా సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేత